The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ ౭-౦-౦ అర్ధ ,, ,, ౩-౧౨-౦ విడి పత్రిక ౦-౧-౬	GOLKONDA PATRIKA HYDERABAD (Dn) SATURDAY 7-1-33	ఒకవారము ముందుగానే ప్రాతపత్రికోరవలెను వెలకు పరిమితి లేదు

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౪ ఆంగీరస సం॥ పుష్య శు॥ ౧౧ శనివారము ౫-౪-౧౩౪౨ ఫ॥ { సంచిక ౭౫

కాకతీయుల అపూర్వ చరిత్రము

(శేషాద్రిరమణ కవులు)

కాకతీయ రాజుల శాసనములు వందలకొలది కనిపెట్టబడినవిగాని యందు దాదాపుగ గణపతిదేవుని నాటివి తను చాలగనున్నవి; రుద్రదేవుడు మహాదేవరాయలు కాలమునకు చెందినవి చాలతక్కువ. కాకతి ప్రోలరాజు అతని పూర్వులు నెలకొల్పినవి వ్రేళ్లపైని లెక్కింపవచ్చును.

ఇపుడొక ప్రదేశమున కాకతీయ వంశమునకు సంబంధించిన రెండు శాసనములు కనిపెట్టినారము. అందొకదాని యందు కాకతీయుల చరిత్రమునకు సంబంధించిన అపూర్వాంశములు పెక్కులు గోచరించినవి. కాకతీయ వంశమున ప్రోలరాజు మన కెఱుకగునుగదా. ఈయన రుద్రదేవుని తండ్రి. హనుమకొండలో (అంధ్ర) సామ్రాజ్యమును దొలుత నిర్మించి నెలకొల్పినవాడీయనయే. జైనమతావలంబుడై యిట్లు రక్షించి పేరొందినవారు. అయా విషయములు ఆంధ్రుల చరిత్రమును పరికించినవారు స్పష్టముగా దెలియగలరు. ఇపుడు లభించిన నూతన శాసనము వలన కాకతీయ వంశమునకు సంబంధించిన అంశములు కొన్ని లభించినవి. ఇంతవఱకు యంశముల శాసనముల వలన తెలియంగబడినట్లుల మేమెఱుంగము. ప్రకృత మా శాసనములోని ముఖ్యాంశముల నిచట ముదాహరించెదము. కాకతీయులు జైనులుగారు మొదటినుండియు వీరలు వైదికమతమువారలె. ఇంతవఱకు జైన శాసనము లన్నింటియందును పూర్వాపర సంగ్రహములు గోచరించుచున్నవి. వీరి వంశమున మాత్రము జైనులుగా నుండిరి.

మొదటి ప్రోలరాజు చక్రకూట విషయమును ఆక్రమించినవాడు. శత్రువుని బాఱదోలినాడు. గొన్నగిరి రాజును చంపినాడు. తైలుని పల్లవుల వలన హనుమకొండ రాజ్యము నీయన సంపాదించినాడు. కేసరి తటాక నిర్మాత యీతడు.

రెండవ బేతరాజు. ఈయన శాసనములు మూడు శివుని ప్రతిష్ఠాపనములు తెలుపునవియై. ఈయనకు విక్రమచక్రియను బిరుదనామము కలదు. చోళ మాళవ దేశము జయించినాడు. ఈతడు మహాశివభక్తుడు శ్రీశైలములోని కాలాముఖ శాఖోద్భవుడగు మల్లికార్జున చార్యులు, రామేశ్వర భట్టారకుడు ఈయనకు గురువులు.

ఈదాహ్రతాంశములుగల శాసనము వలన కాకతీయులు హనుమకొండ ప్రాంతములయందు తరములుగ రాజ్యమును పాలించుచున్నారనియు, అనాడె కాకతిపురమునందే వీరి రాజధానియున్నదనియు, అందుచేతనే కాకతీయులని వ్యవహరింపబడిరని యూహింపవచ్చును. కాకతీయులెట్లు జైనులైరో యను సందేహము కొంత సమాధానము గలుగుచున్నది. ఈ అపూర్వ శాసనము వలన ఇంకను కాకతీయ చరిత్రకు ఆధారములుగా వెలువడు శాసనములు ప్రకాశములోనికి వచ్చినచో కాకతీయుల కాలమునకు సంబంధించిన సంగతి తెలియగలదని మా

లభించు చరిత్రము [illegible] ప్రాయముగా నిప్పటికి లభించినది. వీరల చరిత్రము కొలదిగ, ఇంకను క్రమ పడినచో నతనుండు మునకు సంబంధించిన పలుపుప్రు స్వల్ప చరిత్రము మనము గ్రహింపవచ్చును.

ఇప్పుడు లభించిన శాసనము వలన కాకతీయవంశ వృక్షము క్రింది విధముగా చెప్పుటకు వీలగును.

కాకతీ వంశము
|
బేతరాజు I
|
ప్రోలరాజు I
|
బేతరాజు II
|
ప్రోలరాజు II
|
రుద్రదేవుడు — మహాదేవరాయలు

త్రిభువనమల్లదేవుని ప్రసిద్ధమైనది గాద పాకీయులు అన్వర్థ [illegible] ప్రకృత శాసనము వేయించిన బేతభూపాలుని [illegible] ఈ బేతరాజు హనుమకొండలో ని వెయ్యి స్తంభముల [illegible] శాసనమునందు త్రిభువన మల్లుడు అని చెప్పబడినాడు. మేము [illegible] శాసనములు చూడు [illegible] త్రిభువనమల్ల నామ [illegible] వివరించి చెప్పబడిన విరుద నామములగ [illegible]

మొదటి బేతరాజు [illegible] నివసించుచున్న లను బడసినాడు [illegible] పేరు కొన పురము ఇది హనుమకొండకు [illegible] తెలిసికొనవలసి యున్నది. [illegible] క్రీ. శ. [illegible]

—

ఎవఁడు సుకవి

(శేషాద్రి [illegible] కవులు)

చిక్కి [illegible] చెలువమెఁగిన
అత్మజాతికి [illegible]
[illegible]
గ్రమ్మలు [illegible] వాఁడె కవివరుండు
సవలిన [illegible]
మనసు ను [illegible] ప్రకాశింప [illegible]
యతులిత [illegible]
[illegible] వాఁడె కవివరుండు
భావ [illegible]
గమ్మ [illegible]
[illegible]
[illegible] వాఁడె కవివరుండు.
[illegible]
[illegible]
[illegible]
[illegible] వాఁడె కవివరుండు॥
ఐహిక సుఖంబు [illegible]
లౌకిక సుఖంబు [illegible]
[illegible] రుచికంబె [illegible]
[illegible]
[illegible] పలుకుండు॥
[illegible]
పద్యముల [illegible]
కవిత [illegible]
[illegible] వాఁడె కవివరుండు॥

ఉపవాస [illegible] ప్రతిహేతువు

గాంధీ [illegible] ప్రకటనము

సి. రాజగోపాలాచారి [illegible]

[illegible]

[illegible]

[illegible] వోట్లు స్పష్టముగా దేవాల [illegible] గ్రహింపబడినది అనగా గురువ య్యూరు దేవాలయమునకు పోవుటకు అర్హతలేనివారివద్ద గాని దేవాలయమునకు పోవుట కిష్టములేని ఆర్యసమాజీయులవంటి వారియొద్దగాని ఓట్లు పుచ్చుకొనబడలేదు. అసలు దానిరహ స్యమేమాయని విచారించవలయు. నేను అసలు దేవాలయమున కుపోవువారెవరు అని తెలిసికొనుటకు ఒక పరీక్షా[illegible] మొదట [illegible] కోరితిని. నాకుకూడా [illegible] గోచరించినది అందువల్ల దేవాలయమునకు పోవుటయందు విశ్వాసముగలవారును, దేవాలయములో పూజచేయుట హిందూమతములో నొక ముఖ్యమైనవిషయమని దృఢముగా నమ్మువారును గురువయ్యూరు దేవాలయములోనికి ప్రవేశించుట కధికారముగలవారును మాత్రమే ఓటియవ్వాలి అని ప్రకటించుట చాలినది.

దేవాలయ ప్రవేశార్హులందరు కొంచెము ఎచ్చుతక్కువ గా [illegible] మందియుండిరి. అందులో పెద్దవారు [illegible] మంది యున్నారని చెప్పవచ్చును. అసలు నిజముగా [illegible] మందివద్ద మాత్రమే ఓట్లు పుచ్చుకొనబడెను. ఇందులో [illegible] మంది హరిజన దేవాలయ ప్రవేశమున కు అనుకూలురు, [illegible] మంది ప్రతికూలురు [illegible] తటస్థులు, [illegible] మంది ఓట్లే ఇవ్వలేదు.

ప్రజాభిప్రాయమును గ్రహించుట [illegible] పలసివచ్చినదని అందరు జ్ఞాపకముంచుకొన వలెను, జామెరిను గారు సహాయపడుటకు ఒప్పుకొనలేదు. పైగా కార్యమునిర్వహించి వారిని వారు కార్యము నిర్వహించినపద్ధతినిగూర్చి దోషారోపణలను చేసిరని చెప్ప[illegible] చింతియగుచున్నది. [illegible] ముగించెది. ఇప్పుడు [illegible] ఎక్కువ [illegible] శ్యులు ఆదేవాలయములోనికి పోవుటకు అనుకూ[illegible] వారు. అప్పుడాదేవాలయము దేశమందంతటను ఖ్యాతిగాంచినది.

ఎచ్చినసంఖ్యలనుబట్టి తెలిసికొనవలసినది యింకొక విశేషము [illegible] మును తెల్పిన స్త్రీపురుషులకూడ [illegible] మున్నారు. [illegible] ఓట్లివ్వ నిరాకరించినవారినికూడ ఆందరిని ప్రతికూలురనియే లెక్కించవలెను. [illegible] వారుఅందరు [illegible] తెలుప నిచ్చగించినచో, హరిజన దేవాలయప్రవేశమునకు ప్రతికూలురుగానే [illegible] మును [illegible] దేవాలయప్రవేశానుకూలురని [illegible] [illegible] అప్పుడుదేవాలయప్రవేశ సమస్య [illegible] ప్రజాభిప్రా య [illegible] ఎక్కువ మంది [illegible] మందియనుచు సంఖ్యలన్నీ యున్న[illegible] వచ్చినట్లు [illegible], మనము గోచరించునట్లు మేయా [illegible] దేవాలయములోనికి [illegible] [illegible] స్పష్టముగా ఎక్కువమంది అనుకూలురు [illegible] [illegible] దేవాలయ ప్రవేశార్హులలో ఎక్కువమంది హరిజనదేవాలయ ప్రవేశమున కు అనుకూలురని కేలప్పనుగారు చెప్పునది నిజమేయగును.

మద్రాసు శాసనసభలో డాక్టరు సుబ్బరాయనుగారు హరిజనులను దేవాలయములలోనికి [illegible] కల్పించుటకై బిల్లును ప్రవేశ పెట్టదలచియున్నారు. అబిల్లును వైస్రాయిగారు [illegible] అనుమతించుటయో నిరాకరించుటయో ఏదో యొకటి జనవరి ౧౫ వ తేదిలోపు [illegible] అధికారులు ప్రతి [illegible] కొత్తసంవత్సరము యొక్క [illegible] రోజున జరుపదలచిన యుపవాసము నిర్ణయముగా మార్చబడినది. [illegible] వైస్రాయియొక్క నిర్ణయము ప్రకటింపబడు రోజు వరకు [illegible] మంచెను. కేలప్పనుగారు కూడ యిందుకు సమ్మతించినారు.

ఇప్పుడు [illegible] యుపవాసము జనుల [illegible] నా యభిప్రాయమును స్పష్టముగా తెల్పుటకు నేను యింతకుముందు చెప్పినదానిని, పునరుక్తి యని తలచక, మరల చెప్పెదను. నా యుపవాసము పరిశుద్ధమైన ఆత్మ [illegible] యని నా నమ్మకము. కావున దానిని [illegible] ఆయినను, నా సౌఖ్యమైనదిగ [illegible] చెప్పవలయునన్న ప్రజల హృదయములను పురికొల్పుట కై అది యుద్దేశింపబడినదని నేను చెప్పెదను. [illegible] సామాన్య పద్ధతులచే నిరోధించుటకు సాధ్యము [illegible] మనుష్య ప్రయత్నమునకు తపస్సుతో దగునని హిందూమతము బోధించుచున్నది, మరి తపస్సయనగా, [illegible] తో కూడిన [illegible] యుపవాసమగును. కాబట్టి అది యేమి క్రొత్తగాదు నిజముగనో అబద్ధముగానో ఆ వేసులలో నాకు పలుకుబడి లేకున్నచో, ఆ ఉపవాసమును గూర్చి చింతించవలసియుండెను.

హిందూమతమును తనకొక పునరుండిన పరిశుద్ధ చైతన్య మును కోల్పోయినదని నానమ్మకము. అది క్రమముగా అప్పు డప్పుడు [illegible] పరిస్థితుల కనుకూలముగా మారినదను టకు మనకు [illegible] వేదములన్నియు [illegible] ముఅని [illegible] హిందూమతము క్రొత్త సంస్కారములను మార్పులను చేయుటకు తెనుదీసినదేను, కాబట్టి హిందూమతములోని వేదములేగాక యితరములు [illegible] ప్రమాణములై ప్రవేశించినవి ఆయితే యిట్లు కొంతకాలము జరుగగా [illegible] వృద్ధికి ఆటంక ముగలిగెను, లోపలినుండివచ్చు తేజస్సును కనుగొనుటకు [illegible] మాత్రముగా [illegible] వ్రాతయే సర్వమని తలచబడుటకు ప్రారంభమాయెను. లోపలనుండు ఆత్మయే [illegible] అనుకూలమా కాదా యనుమాటకూడ ఆలోచింపబడక పోసాగెను. [illegible] వ్యాసయాజ్ఞవల్క్యులు [illegible] బింబమూర్తిని సందర్శించి సారరహితములను విశేషార్థములను తెలుసుకొనగలిగిరి. వారి [illegible] గోప్యయిరి. [illegible] క్షీరసాగర మును మథించి అమృతమును గ్రోలగల సామర్థ్యము వీరికి లేక పోయినది. [illegible] మంత్రద్రష్టలుగా [illegible]. [illegible] శ్రుతులను గూడ [illegible] లలో [illegible] లగువిషయము [illegible] [illegible] టకు బింబమూర్తి సందర్శన [illegible] విపరీతార్థ ములే గోచరించును. అని [illegible] [illegible] బాగుగా పరీక్షించినచో వీరు చేసిన విపరీతార్థము [illegible]. ఈకాలమున తపస్సుగూడ కేవలము [illegible] ముగా [illegible] కాలేదు.

హిందూమత పరమార్థము

[illegible] నేను [illegible] మ్మును. [illegible] ప్రస్తుతస్థితి యిటులున్ననుటు [illegible]. ఆనేకత్వమునందు ఏకత్వమును సందర్శించుటయే హిందూ మతముయొక్క పరమార్థము ఇది యథార్థవిషయము గాని కేవల [illegible] సిద్ధాంతము కాదు. ఈవిషయమును ప్రస్తుత ము హిందూసంఘము [illegible] నేను హిందూమతమును గ్రహించగలిగినంతవరకు [illegible] సర్వోత్కృష్టము, [illegible] కలిగినది.

[illegible]

[illegible] కట్టి [illegible] లేదు. నేను ఎటువంటి తుల ను [illegible] నిరశనదీక్షను బూనిన నుగూడ [illegible] కలుగదు. [illegible] దానికిని యెట్టి సంబంధము నుండెను. [illegible] నేర్పరచి దీక్షను బూనినచో [illegible] గా కనబడును నేను ఉపవాసము [illegible] దయుండినను [illegible] [illegible] కమునకు ప్రతికూలముగా అనగా దేవాలయ ప్రవేశమున కను కూలముగా వోటువేయ్యలేదు [illegible] ఉపవాసము [illegible] క్రమము నిర్బంధము కాదు. గురువయ్యూరు దేవాలయప్రవేశ కొరకు నేను ఉపవాసము చేసి [illegible] నేను [illegible] మరల ఉపవాసము చేయవలసి వచ్చినను [illegible] [illegible] [illegible] పోవుట. [illegible] [illegible] [illegible] దేవాలయప్రవేశమునను [illegible] గలవారు తమకర్తవ్యమును సరిగా నెరవేర్చక పోయినచో నేను మరల నుపవాసము చేయవలసివచ్చును.

[illegible] ఒడంబడిక [illegible] హిందువులు

సభలజరుపబడెను

ఎరవాడ ఒడంబడిక హరిజనుల [illegible] [illegible] ప్రతినిధులచేత జరిగినది. బొంబాయిలో జరిగిన సభలో [illegible] ఒడంబడికను [illegible] తీర్మానము చేయబడెను. ఇటుపై [illegible] అస్పృశ్యులు [illegible] [illegible] అస్పృశ్యులుగా [illegible] వారికి బహిరంగము లగు [illegible] [illegible] [illegible] స్వరాజ్య [illegible] [illegible] [illegible]

హరిజనులకు [illegible] ప్రవేశ నిరోధము [illegible] [illegible] [illegible] యు [illegible]

[illegible] సభలో తీర్మానింపబడెను.

[illegible] నాయకులగు హిందూ [illegible] హిందూ సంఘమున

H. E. H. The Nizam's State Railway

హి: ఘ: వ: నిజాము సంస్థానము వారి రైల్వే

నోటీసు

[illegible] (నైజాము) [illegible] [illegible]
[illegible]బాదు — [illegible] మార్గము [illegible].

[illegible] (నైజాము) నుండి పూర్ణ [illegible] వరకుండు స్టేషన్లవద్ద [illegible] గూ డులకు స్థానిక [illegible] కొనవరకై నను పంపువ్యవహారము.

[illegible] తెల్పినట్లు కాక ౧౯౩౩ ఫిబ్రవరి ౧౫ వ తేది నుండి ప్రారంభింపబడును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు గారి ఆఫీసు,
సికింద్రాబాదు (దక్కను). జనవరి ౪, ౧౯౩౩

ఆజ్ఞచేత,
డి. బి. [illegible]
చీఫ్ కమర్షియల్ మేనేజర్.

శ్రేష్ఠమైనదానికే శిఖరప్రతిష్ఠ

డాక్టర్, యం. ఆర్. సామిగారు, [illegible] డిస్ట్రిక్టు హెల్తుఆఫీసరు, [illegible], ఇట్లు వ్రాయుచున్నారు

„కేసరిగారి „దంతధావన నవనీతము" యొక్క దివ్యమైన తీరుతీయములను గూర్చి చెప్పుటకు నేను మిక్కిలి ఆనందించుచున్నాను. విదేశీయములగు దంతధావ ననవనీతములతో [illegible] సర్వవిషయములందును పోటీచేయగలదు. ఇది ఉన్నస్థితిలో కొంత ఎందుకుగానరాదు. స్త్రీరోగములకైన విదేశీయౌషధములను „[illegible]" పారద్రోలినట్లే ఈ దంతధావననవనీతము హిందూదేశపు మార్కెట్టులనుండి విదేశీయదంతధావననవనీతములను పారద్రోలగలుగుటనిక్కము. ఈచక్కని దంతధావననవనీతమునకు ఆశ్చర్యకరమైనవిజయము నేనాశించుచున్నాను."

తిరువనంతపుర ప్రదర్శనమునందు బంగారుపతకముబడసెను.

వెల ట్యూబుఒక్కంటికి 8 అణాలు

అన్ని మందుల షాపులందు దొరుకును.

కేసరికుటీరం, ఆయుర్వేదఔషధశాల, ఎగ్మూరు, మద్రాసు.

Stockists T. Rajumudaliar & Sons
Market Street, Secunderabad

[illegible]

స్త్రీ విద్య

[illegible]

మన నాటి స్త్రీవిద్యయందు [illegible]

[illegible]

ఠాకురుగారి యోగమనము

[illegible]

[illegible]

పెదకాపర్తి గ్రామపు రైతుల మొఱ

(తాలూక మరి-- జిల్లా అత్రాపుబల్దా యిలాక సరఫ్‌ఖాస్)

కాపర్తి బహాదుర్ ౨౬...

అయ్యో! ప్రస్తుతము కొన్ని విషయములను బట్టిచూడ మాకును దివానీ యిలాకావారికిని చాలా వ్యత్యాసము గన్పట్టుచున్నది. అవియే వన:—

౧. గత వత్సరము అనగా ౧౩౪౧ ఫసలీలోను మరియు ఈ సంవత్సరము అనగా ౧౩౪౨ ఫసలీలోను శిస్తు చెల్లించు విషయమున కాలపరిస్థితుల ననుసరించి రైతులు పడుచున్న ఇబ్బందుల జూచి దయామయులగు శ్రీ నిజాం ప్రభువుగారు ఆబికిస్తు నాల్గవభాగము మాఫి యిచ్చియుండిరి, ఆ భాగ్యము మాకు లభింపలేదు,

౨. దివానీ యిలాకావారికి ౧౩౪౦, ౧౩౪౧ ఫసలీలో గైరుహంగామీ వలన జేరుబావుడీ భూములు పడావ ఉన్నయెడల రకం మాఫీ యిచ్చియున్నారు. మఱియు నీ సంవత్సరము మునద్దిమి (పూడిపోయిన) బావుల క్రింది భూములకు శాశ్వతముగా ఖుష్కి-దారా యుండునట్లు ఏర్పాటు చేసిరి. ఈరెండు లాభములును మాకు శూన్యము.

౩. ఈ సంవత్సరము దివాని యిలాకావారికి అవ్వలు కిస్తు కట్టుటకు పునాస పంటలు పండనందున ఆబీకిస్తు వరకు ఆపివేసిరి. మామూలు ప్రకారము ఈ సౌకర్యమైనను మాకేల యుండును? పూసబొగులనైనను అమ్మి కట్టక తప్పదయ్యె.

౪. దివానీ యిలాకావారి రోదనములకు ఫలములున్నవి. కాని మా రోదనము అరణ్యరోదనము. మేమును దివాని యిలాకాలో నున్న యీ భాగ్యముల ననుభవించి యుందుము కదాయని చింతింతుము.

౫. ఇక మా గ్రామపు చెరువుకథ వివరింతము. దివాని యిలాకాలోకంటె మా యిలాకాలో భూములకు ధారా లెక్కువయుండుట అందఱికిని తెలిసిన విషయము. ప్రత్యేకముగా మా గ్రామపు చెరువుక్రింది భూమిలో ఎకరము (౫) తూములకంటె నెక్కువవడ్లు పండవు. ఎకరము ౧౫ రు. శిస్తు తప్పదు అందువలన ప్రపంచములో నందరు దేవునిని తమతమ చెఱువులు నిండుటకు ప్రార్థించిన మేము నిండకుండుటకు ప్రార్థింతుము. ఈ సంవత్సరము మా ప్రార్థనయు సంగీకారమాయెను. మా గ్రామములో నెన్నియో యొనద్ది మా భావులక్రింద భూముల పడావ పెట్టుకొని దండుగశిస్తు చెల్లించుచున్నాము. ఇట్టినిరాదరణకులోనై దినదినము కృంగి కూలాడుచున్నాము. కొలది దినములలో భూముల విడచి కూలి చేసి జీవించుటకై పరస్థలముల కేగుటకన్న మా గ్రాంతము గానరాదు. ఇప్పటికే (౧౫) వీసముల వంతు దివాలా తీసితిమి. ఇప్పటికైనను మాకడగండ్లను కన్నులారగాంచి చేయదగినదిచేసి బాగుపడుదు మేమోయను చివర యాశచె సరఫ్‌ఖాసు ప్రభుత్వమువారిని సవినయముగ ప్రార్థించుచున్నాము.

ఇట్లు
ఒకరైతు

మలేరియా నివేదిక

౧౩౪౨ వ ఫసలీ దైనెల

౧౩౪౨ వ ఫసలీ దైనెలలో మలేరియా వ్యాధికై హైద్రాబాదునందలి ఆసుపత్రులలోను. ఔషధశాలలలోను చికిత్స చేయబడినవారి సంఖ్య యీక్రింది విధముగ నుండెను.

ఉస్మానియా ఆసుపత్రి ——— ౧౦౨౩
విక్టోరియా జనానా ఆసుపత్రి —— ౧౫౪
దూద్బావి ఔషధశాల —— ౫౦౧
కమానుపుర ఔషధశాల —— ౩౦౧
యాకుత్పుర ఔషధశాల —— ౧౦౪౭

చాదెరి, రెయినుబజారు, యాకుత్పుర, వీటిలో ఇంకను మలేరియా ... ౫౬ ఇండ్లలోనికి మలేరియా అధికారులకు ప్రవేశము ఒసగబడలేదు. ముఖ్యముగా హుస్సేని ఆలం, జహనూరిగల్లీ, ఇంకను ప్లేగుతగిలిన ... ఇండ్లలో ప్రవేశము దొరకలేదు.

౭ బావులు పూడ్చబడెను. ఇప్పుడుండు బావులు ౬౪౫౩ సారులు ప్యారిసు గ్రీనులోను, ౧౫౫౧ సారులు చమురుతోను సంస్కరింపబడెను. తొట్లు ౨౨౪౨ సారులును. ఊటలు ౯ సారులును, మడుగులు ౨౪౯౦ సార్లును శుద్ధిచేయబడెను.

మూసీనదిలో అనోఫిలీసు లార్వేలేదు

హుసేనుసాగరు చెఱువుగట్టులు ౧౦౦ కి రెండుపాళ్లు పారిసుగ్రీసు కలిసిన మంనుతో శుద్ధిచేయబడెను.

పల్లెక్కు వనములలోని మడుగులను ప్యారిసు గ్రీనుతో శుద్ధిచేయబడెను.

అప్రస్తుత ప్రశంస

(దూపాటి వేంకటరమణాచార్యులు)

ఉప్పరపల్లిశాసనము లనూర్చి యొకవ్యాసమును శ్రీ కం. అప్పన్నశాస్త్రిగారు రచించిన మీఁదట దానిని శ్రీ తూముపరదరాజులుగారు విమర్శించినారు. ఈవిమర్శము నేను గావించితినని శాస్త్రివారు భ్రాంతిపడి తూలనాడినారు. కొంత అప్రస్తుతప్రశంసగావించినారు. శ్రీ వరదరాజులుగారే సరియగుసమాధాన మీయఁగలరని నే నపేక్షించుచున్నాఁడను. వారి ఆంధ్రపరిశోధకసంఘమున నేను పదవులకొఱకుఁ బాటుపడలేదు. నాశక్తి కొలఁది నేనాసంఘమునకు సంబంధింపకయే సేవచేయదలఁచుకొంటిని. తమభ్రాంతినిలుపఁజెట్టుటకుఁ గొన్ని మిథ్యాదోషములు నాపయి నారోపించినారు, అన్నిటికి సమాధానములీయ నావలననిలేదు

తమ్మునుగూర్చి యెవరు వ్రాసిరో వారికితాము జవాబు చెప్పుకొనుట ధర్మము. అనవసరముగాఁ దమతో దమవాదముతో సంబంధములేనివారిని గూర్చి చిలుపలుకుపలుకులు పలికి ఘాకల్పలము గావించుట యుక్తముగాదు. అనుమానమున్నపుడు భ్రాంతి సహజము. అవసరమైనపుడు నేను స్వయముగా సమాధానము చెప్పఁగలను. మమ్ముదాహరించి రుద్రసేనాని విషయమున వ్రాసినదానికి మాసమాధానమును ప్రత్యేకించి వ్రాయుచున్నాఁడను. అప్రస్తుతముగ వితరులను చేర్చుకొనుట సంభావ్యముకాదు.

ప్రత్యేక దైనిక ప్లేగు నివేదిక

ఈక్రిందనుండు సంఖ్యలు, హైద్రాబాదునగరమున ప్లేగు ప్రారంభమైనది మొదలుకొని ఆయా తేదుల అర్ధరాత్రి వరకు తెలిసినంతవరకు ప్లేగుతగిలినవారియొక్కయు మొత్తములను తెలుపును.

తేది	తగిలినవారు	చచ్చినవారు
౩౦-౧౨-౩౨	౬౩౭	౩౭౯
౩౧-౧౨-౩౨	౬౫౪	౩౯౫
౧-౧-౩౩	౬౮౪	౪౦౩
౨-౧-౩౩	౬౨౯	౪౧౬
౩-౧-౩౩	౭౦౭	౪౨౭
౪-౧-౩౩	౭౨౪	౪౩౯
౫-౧-౩౩	౭౪౩	౪౫౧
౬-౧-౩౩	౭౬౧	౪౫౭

గోలకొండ పత్రిక

భావనామ సం॥ పుష్య శు॥ ౧౧

శనివారము

అస్పృశ్యతా నివారణోద్యమము: మన సంస్థానము

గత శుక్రవారము, డిశంబరు ౨౦ వ తేదినాడు అఖిలభారత హరిజన సేవాసంఘ కార్యదర్శియగు ఠాకరుగారు, బ్రిటిషు ఇండియాలోని ఆంధ్రరాష్ట్ర ప్రచారమును ముగించి సికింద్రాబాదుకు వచ్చియుండిరి. హైద్రాబాదునందును, జిల్లాలయందు అంటరానివారని యెంచబడువారి శ్రేయముకై ఉద్యమించుచుండు సంఘములలో చేరి పనిచేయు నాయకులను పరిచయము చేసికొన్నతరువాత, ఠాకరుగారు కొంతకాలము వారితో యిష్టాగోష్ఠి జరిపిరి. ఆ సందర్భమున ఠాకరుగారు తామే సంఘమునకు కార్యదర్శిగ పనిచేయుచున్నారో ఆ యఖిలభారత హరిజనసేవా సంఘముయొక్క నియమములను ప్రస్తావించిరి. అస్పృశ్యతా నిర్మూలమునకు సనాతనపరుల సమ్మతిని శాంతమగు పద్ధతులతో సంపాదించుటయు, హరిజనులకు దేవాలయములలోనికి ముఖ్యముగా ప్రవేశమును కల్పించుటయు, హరిజనుల విద్యాభివృద్ధికిని ఆర్థిక సాంఘికాభివృద్ధులకును తోడ్పడుటయు యిటువంటివి యీ సంఘముయొక్క పనులు.

ఇటువంటి ప్రచారమును హైద్రాబాదు రాష్ట్రమందంతయు సాగించుటకు వీలగునట్లు అఖిలభారత హరిజన సేవాసంఘ పక్షమున ఠాకరుగారు మన రాష్ట్రమును పదిభాగములు చేయదలచిరి. ఒక్కొక్క భాగమునందును ఒక్కొక్క ప్రచారక సంఘ మేర్పడవలయును. ఈ సంఘములన్నియు ఢిల్లీయందలి కేంద్ర సంఘమునకు అంగభూతములై పనిచేయు పక్షమున కేంద్ర సంఘమువారి సహాయమును పొందుటకు వీలగునని ఠాకరుగారు చెప్పిరి. ప్రతిజిల్లా సంఘమున్ను తనతన ప్రచారమును నడుపుటకు తనతన జిల్లాలో ఎంతెంత ధనమును ప్రోగుచేయ గల్గునో అంతధనమును కేంద్ర సంఘమువారు సహాయము చేయుగలరు. ఆసహాయమునంతయు పొందగోరిన జిల్లాసంఘము మొదట తాను మూడువేల రూపాయలను ప్రోగుచేయవలసి యుండును. ఇట్లు, మన రాష్ట్రమునకంతయు హరిజన సేవకై మొదట యిచ్చుట ముప్పదివేల రూపాయలు ప్రోగగుచో ఢిల్లీ కేంద్ర సంఘమువారు మఱి ముప్పది వేల రూపాయలను సహాయము చేయగల్గుదురని ఠాకరుగారు చెప్పిరి.

ఇట్టి లాభకరమగు తరుణమును పోగొట్టకొనక మన రాష్ట్రమునందగు హరిజన సేవకై జిల్లా సంఘములను, రాష్ట్ర సంఘమును ఏర్పడి ఢిల్లీ కేంద్ర సంఘమునకు చేర్పబడుట మంచిది యగును అయితే ఈజిల్లా సంఘములు కేంద్రసంఘముయొక్క నిబంధనలకు లోబడవలసి యుండును. లోబడిన నేమి? అస్పృశ్యతను నిర్మూలించి హరిజనుల నుద్ధరించునట్టి యీపవిత్రోద్యమునందు ఎవ్వరికి దోచినట్లు వారుగాక యీవద్యాకరత దేశమందలి యుత్సుకు లైకమత్యముతో ప్రవర్తించిన యెడల ఉద్యమమునకు బలము చేకూరి అంటరానితనమును అతిత్వరితముగ నశించుటకు వీలగును. భారతీయ సంఘమునందు కొందరు అంటరానివారుగ నెంచబడుటవలన వారికితరులతో పాటు నాగరికులై యభివృద్ధిజెందుటకు తగినయవకాశములు లేకపోవుటచే వారు అతినీచ స్థితియందుండుట సంభవించినది. వారిస్థితి చక్కబడనిచో ఎప్పటికైనను వారు భారతీయ సంఘాభివృద్ధికే అంతరాయముగ నుండగలరు. అదియుగాక అట్టి నీచస్థితియందు వారిని జూచుచును అంటరానితనమను నాచారమును పాటించుట అన్యాయము. కాబట్టి ఎంతత్వరలో అంటరానితనమును నిర్మూలించిన నంతమంచిది.

మన రాష్ట్రమందు కొంతకాలమునుండి ఇందుకు తగిన ప్రచారము చేయబడుచునే యున్నది. అరుంధతీయ సంఘము, ప్రజాహిత సమితి అను నీ సంస్థలు అంటరానివారనబడువారి జీవన పరిస్థితులను చక్కబఱచుటకు ఉద్యమించుచునే యున్నవి. ఈ సంస్థల తరఫున ప్రచారకులు గ్రామాదులలో మాల మాదిగెలు మున్నగు అంటరాని వారికి విద్యా సౌకర్యములను కల్పించుచు, వారి యభివృద్ధిని మనసునందుంచుకొని ప్రవర్తించుడని వారిచే పనిచేయించుకొను యజమానులకు ప్రబోధము చేయుచు అస్పృశ్యతా నిర్మూలనార్థము పాటుపడుచున్నారు.

ఈ ప్రచారము చేయు ముఖ్యులు కొందరు ఠాకరుగారితో తమ ప్రచారమునకు సర్కారువారి వలన గలుగు ఇబ్బందులను తెల్పిరి. అస్పృశ్యతా నిర్మూలనకై తీవ్రముగా ప్రచారము చేయుటకు ఉపన్యాసములు సభలు అవసరములు. అట్లు సభలను జరిపి యుపన్యాసములను స్వేచ్ఛగా నిచ్చుటకు మన రాష్ట్రమందు సభల గష్తీయొకటి ఆటంకమగుచున్నది. ఈగష్తీ ప్రకారము సభలు జరుపుటకు ముందుగా ప్రభుత్వమువారి యనుమతి పొందవలసి యుండును. రాజకీయ సభల విషయమునకే యీగష్తీ ప్రయోగింప బడునని చెప్పబడినను అనుభవమందు నట్టి యనుమాన హేతువుచే తదితర విధములగు సభలుగూడ దీనితో అడ్డగింపబడవచ్చునని భయము తెలుపబడినది. మ.ఘ.వ. నిజాము సర్కారువారు యిట్టి భయమునకు అవకాశము లేకుండ జేయుగలరని విశ్వసించెదము.

అస్పృశ్యతానిర్మూలనోద్యమము ఒకపవిత్రమైన యుద్యమము దీనిని రాజకీయములకు వానితో సంబంధములేకనే నడుపవచ్చును. ఇది సాంఘికమైన యుద్యమము. అస్పృశ్యులనబడు వారిని ఉద్ధరించుటకు రాజ ప్రతికూలమగు కార్యములను గాని అంటరానితనము శాస్త్రమని విశ్వసించు సనాతనులయెడ క్రౌర్యమునుగాని జేయుపనిలేదు. శాంతముగా సనాతనులగు వారి హృదయముల యందు-అనగా నభిప్రాయములలో—పరివర్తన గల్గునట్లు చేయుటయు హరిజనుల దురాచారములను సంస్కరించుటయు యిందుకు చాలును. మన జిల్లా సంఘములు ఠాకరుగారి ఢిల్లీ కేంద్రసంఘమునకు అంగములుగ చేర్పబడి పనిచేయుటవలన మన రాష్ట్రమున కే విధమగు నష్టమును కలుగదు. మఱి కేంద్ర సంఘమునుండి ద్రవ్యసహాయమున లాభమే కలుగును. అందువల్ల మ. ఘ. వ నిజాము ప్రభుత్వమువారు పైజెప్పినటువంటి సంఘములు మన రాష్ట్రపు జిల్లాలలో ఏర్పడి సభల మూలమునను ఉపన్యాస మూలమునను అస్పృశ్యతను నశింపజేయుటకై ప్రచారము సాగించుటకు స్పష్టమైన యనుమతి నిచ్చుటకు సంకోచింపరని తలచెదము. ఇండియా ప్రభుత్వమువారు గాంధిమహాత్ముని రాజఖైదీగ బంధనమందుంచియు, అస్పృశ్యుల యుద్ధరణకై ప్రచారము సల్పుటకు మాత్రము వారి కనుమతి నిచ్చినారు. ఇట్లే మన ప్రభుత్వమువారును రాజకీయసభల గష్తీ యుండినను, హరిజనోద్ధరణ ప్రచారమును మాత్రము స్వేచ్ఛగా జరుగనీయ వచ్చును. ఇట్లు గావించిన హరిజనులయెడ గొప్ప యుదార భావమును చూపిన వారగుదురు.

శ్రీమతి కస్తూరిబాయి గారి

పొన్నాని తాలూకా సోదరీమణులకు సందేశము

పూనా, డిసెంబరు ౨౦:—

“గురువయ్యూరు దేవాలయ జనాభా లెక్కలనుగూర్చిన ప్రకటనను నేను చదివితిని. పొన్నాని తాలూకావారందరును ముఖ్యముగా స్త్రీలును యీవిషయమున చాల ప్రశంసనీయముగా పనిచేసిరి.

హరిజనుల దేవాలయ ప్రవేశమున కనుకూలముగా ౬౦౦౦ మంది సోదరీమణులు వోటు చేసినందులకు నా కత్యధికమగు సంతసము కలిగినది. ఈవిషయమున పురుషులకంటె స్త్రీలే అధికమగు ప్రశంసకు పాత్రులైరి. సోదరీమణులు తమ కానిరసత్య దర్శనమును నెరవేర్చుటగూడ చాల ముఖ్య విషయము. నేనును శ్రీమతి ఊర్మిళాదేవిగారును కేరళమున సంచారము చేసినపుడు కేరళదేశమునందలి ప్రజలందరును ముఖ్యముగా స్త్రీలుచూపిన ఆదరమునకు నేను వారికందరికిని కృతజ్ఞతను తెలుపుచున్నాను” అని శ్రీమతి కస్తూరిబాయిగారు ప్రకటించిరి. (ఫ్రీ. ప్రె)


“నాట్యకళ మధుసేవ”

మొన్న ౨౨-౧౨-౩౪ తేది గురువారము హన్మకొండ లలితకళ పరిషత్తువారిచే వరంగల్ శివమాహాలులో మహాకవి కాళ్లకూరి నారాయణరావుగారిచే రచియింపబడిన మధుసేవ యను నాటకము ప్రదర్శింపబడెను. ఆధునిక కాలమునకనుకూలించు నిట్టి గొప్పసాంఘిక నాటకమును పై నాట్యమందలి యాదు భావగర్భితమగు నటులు ప్రదర్శించి తమ నిపుణతను వెల్లడించుటయేగాక ప్రేక్షకుల నానందాబ్ధిలో లలాడించిరి. ప్రప్రథమమున హన్మకొండయందు సాంఘిక నాటకములను ప్రదర్శించుటలో పరిశ్రమకల్పి చేయుమాపిన నటుల లీనాట్యమండలివారనియే చెప్పవచ్చును. యిదికొంత గర్వించవలసినవిషయము. ఇందు ప్రధానపాత్రమగు జమీందార్ రఘునాథరావు. పాత్రధరించిన శ్రీ మైసూర్ క్రిష్ణమూర్తి గారు, తాగుబోతురంగని పాత్రధరించిన జి. ఆర్. రంగయ్యగారు, డాక్టరు శర్మపాత్ర ధరించిన కె. కె. మూర్తిగారు, కస్తూరి పాత్రధరించిన డి. ఎస్. మణిగారు వీరలెంతయో శ్లాఘాపాత్రులు. దానందా నిసంఘము చిరకాలములోనే మహోన్నతదశ యనుభవించుగాత.

ఇట్లు

ఒక నాట్యకళాభిమాని

యుడ్సు వస్త్రములను ప్రతివాడును ఎందుకు అంతగా ప్రశంసించుచున్నాడు?



కోటుగుడ్డలు

[illegible]




చీరె బట్టలు

[illegible]

తువాలులు

[illegible]





కప్పు కోసు గుడ్డలు

[illegible]


ఎందుకనగా హైదరాబాదులో [illegible] లో అవి చాలా శ్రేష్ఠమైనవి. [illegible] వాటికంటె [illegible] రకములు [illegible] లేవు.

ఎందుకనగా వాటిలో అనేక [illegible] కోటుగుడ్డలవరకు అన్నియు ఉన్నవి; నాజూకైన [illegible] అద్భుతమైన [illegible]; [illegible] రమ్యమైన [illegible] క్రొత్త మాదిరిలో [illegible] ఉన్నవి.

ఎందుకనగా [illegible] మధ్యస్థుల [illegible] కలుగుచున్నది.

ఇక్కడ [illegible] ప్రసిద్ధమైన [illegible]

([illegible])



షర్టు గుడ్డలు

క్రొత్త [illegible]

EDSU Fabrics

యుడ్సు వస్త్రములు అల్లాఉద్దీను బిల్డింగ్, పత్తరుగట్టి, హైదరాబాద్.

పల్లెటూరి ప్రజల నివేదనము

జూలూరు వార్తలు

కాన్గి పాఠశాలలు

(స్వకీయ విలేఖరి)

గ్రామమున సర్కారీ ప్రైమరీస్కూలొకటి కలదు. అందు ఇద్దరు మహమ్మదీయ ముదర్రిసీలు కలరు. కాని వారికి ఇంగ్లీషురాదు. తెలుగు కూడ ఎంతకంతే. ఈకారణముచేతనే కొందరు తమ యింటి కాన్గి దఫ్తరము లెక్కపత్రములు వ్రాసికొనుటకు కావలసినంత తెలుగువిద్యను నేర్పించుటకై తమపిల్లలను దేవాలయ పూజారియగు అయ్యవారివద్దకే తోలుచుండిరి. అదియొక చిన్న పాఠశాలగా యేర్పడెను. మరికొందరు ఉన్నతవిద్యనభ్యసింపగోరు తమపిల్లలకు ఇంగ్లీషు అత్యావశ్యకముగాన భువనగిరినుండి ఒకపంతులును పిలుపించుకొని తమపిల్లలకు ఇంగ్లీషునేర్పించుకొనుచున్నారు. ఇందు స్పెషల్ కాన్యాబు అయినపిల్లలకును మరికొందరికిని ఇంగ్లీషుమాత్రమే చెప్పబడుచున్నది.

కాన్గిపాఠశాలల ఉద్వాసన

ఈకాన్గిపాఠశాలలు నెరవేర్చుచున్న పనిని సర్కారీ ముదర్రిసీలు [illegible] కాన్గి పాఠశాలల గవ్తినను[illegible] పాఠశాలయందును ఎనిమిది పది పిల్లలకంటె ఎక్కువలేరుగాన సర్కారీ [illegible] ఈకాన్గి బడులుండుటచే తమబడిస్థితి చెడుచున్నదని ముఖ్యముగా ఇంగ్లీషు[illegible] సర్కారీ ముదర్రిసులు తహసీల్దారు [illegible] సిఫారసు చేసిరి. అందుపై తహసీల్దారు సాహెబుగారు కాన్గి పాఠశాలలుండవలసిన అవసరములేదని చెప్పి పటేల్ పట్వారీలను పిలుపించి మీరు కాన్గిబడిలోనికి పిల్లలను ఎందుకు తోలుచున్నారు? కాన్గిబడిని తీసివేయవలసినది. లేదా ఇప్పుడే కాన్గిబడిని పంతులను పోలీసుహవాల చేయుదును అని బెదరించిరి. అందుపై [illegible] పటేల్ పట్వారీలు మిక్కిలి వినయముతో ప్రభూ! మాపిల్లలుకొందరు యఫ్ యే బి. యే. లు చదువుచున్నారు తక్కినవారికికూడ అట్టి ఉన్నతవిద్యనే నేర్పించవలచు కొంటిమి గాన మాకు ఇంగ్లీషు అత్యావశ్యకమైయున్నది. ఒక్కపూటనైనను ఇంగ్లీషు చెప్పించుకొనుటకు ఆజ్ఞయొసంగుడని ప్రార్థించిరి కాని ఈ వినయము ప్రభువుచిత్తమున కెక్కదయ్యెను. సర్కారిస్కూల్ తెరచియుండు కాలమునందు ఇంగ్లీషుబడి తెరచియుండకూడదు. స్కూల్ అవుకాతు లోపల మీరు చెప్పించుకొనవచ్చునని ఆజ్ఞయిచ్చిరి. సర్కారీబడిపోను రెండుపూటలును మాపిల్లలు తోలుదుమని వ్రాసియివ్వవలయునని నిర్బంధించిరి. అప్పుడు రైతులు ప్రభూ! [illegible]లోపల మా [illegible] చెప్పుటకే మాకు సర్కారు [illegible] [illegible] నిరాకరించిరి. ఇప్పుడు (పేదవారలందు చదివి) [illegible] చదువుకొన్న మా పిల్లలకు ఈ బడియందు స్థానములేదుగదా! ఇక మాపిల్లలగతి యేమిఅని చెప్పుకొనిరి. కాని అప్పుడుమాత్రము ముదర్రిసులు [illegible] కూడ చెప్పుటకు సిద్ధముగానున్నానని పత్రికకట్టు [illegible] పటేల్ పట్వారీ యొక్కయు రైతులయొక్కయు కొంత అరణ్యరోదనముగా మారెను. రెండుపూటలను సర్కారీబడికే పిల్లలను తోలెదము అని వ్రాయించి దానిపై బలవంతముగా సంతకము తీసుకొనబడెను. ఇప్పుడు మీరు సంతకము చేయుటచేత యూరకుంటిని, లేనిచో కాన్గి బడిపంతులను పోలీసుహవాల చేసియుందునని చెప్పిరి. పోలీసుహవాలకు కారణములు వివరించలేదు.

పెద్దగూడెము పాఠశాల

ఇది జూలూరు తహాతులోనె (౨) మైళ్ల దూరమునందున్న యొకగూడెము. ఇది పేరునకుమాత్రమే పెద్దగూడెము కాని మిక్కిలి చిన్నపల్లె. ఇందు కేవలము వ్యవసాయమే జీవనముగాగల కాపులు మాత్రమే నివసింతురు. ఇందలి బీదరైతులు తమ పిల్లలకు ఉత్తర ప్రత్యుత్తరముల వ్రాయుటకైన తెలివియైన కలుగవలెనని బట్టల నేసికొను ఒక సాలె మనిషికి కొంచెము తెలుగు చదువువచ్చును. గాన ఆయనవద్దకు తమపిల్లలకు ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాయగల్గు తెలివియైన కలుగవలెనని బట్టల నేసికొను ఒకసాలె మనిషికి కొంచెము తెలుగు చదువువచ్చును గాన ఆయనవద్దకు తమపిల్లలను తోలుచుండిరి. ఆయనకు బట్టల నేతనుండి తీరిక కలిగినప్పుడు తనవద్దకు వచ్చెడి ఆరు, లేక ఏడుగురి పిల్లలకు పాఠములు చెప్పుచుండెను. అబడిపైన గూడ తహసీల్దారు సాహెబుగారి దృష్టిపడెను. ఆ బడికూడ యుండగూడదనియు అచ్చటి పిల్లలు గూడ ఈ సర్కారీబడికే రావలయుననియు శాసించిరి. చిన్నపిల్లలు (౨) మైళ్లదూరము నుండి వచ్చుచు వచ్చినను వారికి కావలసిన చదువు [illegible] గదా! ఇక నా బీదరైతులగతి యేమో!

—ఒక రైతు.

నల్లగొండ

(స్వకీయ విలేఖరి)

భారత హరికథా సందడులు

మూడువారముల నుండి స్థానిక అంజనేయ దేవాలయమున భోనగిరి తాలూక కొప్పురస్థులగు నర్సింహాచార్యులు గారు ఆంధ్ర మహాభారతము హరికథా రూపముగా ప్రతిదినము చెప్పుచున్నారు. స్త్రీపురుషులందరు దేవాలయమున పురాణకాలక్షేపమునకు విచ్చేయుచున్నారు. వేంకటరామయ్యగారు ఇతరుల సహాయమున కొన్నివస్త్రాలు సమర్పించుచున్నారు. [illegible] పదిరోజులలో పట్టాభిషేకము జరుగును. చందాలు వసూలుచేయుచున్నారు [illegible] ౕ౦౦ అందాజ కానచ్చును.

విశ్వాస విందు

౭ ౧౦ బహమన్ మంగళవారము వైదిక పాఠశాల భవనమందు శ్రీయుత డాక్టరు భీమసింగ్‌గారు వీడుకోలు విందు సాయంకాల పురస్సరము జరిగెను. బి. శేషగిరి రావుగారు డాక్టరుగారి మార్పునందలి విచారము తెల్పి శ్రీవారికి పూలమాలవేసి సన్మానించిరి అనంతరము శ్రీమాన్ [illegible] బహ్మాన్య శాస్త్రిగారిచే వ్రాయబడిన పంచరత్న పద్యములు శ్రీయుత శంకరరావుగారు చదివిరి. అనంతరము భీమసింగ్ గారు నేను పూజనీయుడను కానన్నను భగవంతుని కృప వలనమునుండిన సదా ఉపకారముండే [illegible] [illegible] [illegible] అన్నివర్గములు యేకమై [illegible] [illegible] శాంతముగా సభ ముగిసెను.

Announcement.

Messrs. **Argus & Co.**, KING KOTI ROAD HYDERABAD **Hyderabad-Dn.**

Have been appointed Sole Distributing Agents for the Sale of the

GOLCONDA SOAP

As from December 5, 1932 and they have been authorized to collect the outstandings of the

Hyderabad Government Soap Factory.

Applications for the supply of the products of the Soap Factory and for exclusive sale rights must be addressed to

Messrs **Argus & Co.**

24th December, 1932
21st Bah nan 1342 F

By Order of
THE DIRECTOR OF COMMERCE & INDUSTRIES
H. E. H. The Nizam's Government.

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K Balakrishna Reddy.